క్లుప్తంగా

అక్రమ నిర్మాణాల కూల్చివేత



హసన్‌పర్తి: రెండో డివిజన్ గుండ్లసింగారం ఇందిరమ్మకాలనీలోని అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్, కార్పొరేషన్ అధికారులు బుధవారం కూల్చివేశారు. ఇందిరమ్మ కాలనీ మీదుగా వెళ్తున్న ఎస్సారెస్పీ కెనాల్‌ను ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారని అధికారులు పేర్కొన్నారు. ఈ నిర్మాణాలకు ఎలాంటి అనుమతి లేదని అధికారులు చెబుతున్నారు. కాగా, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే నిర్మాణాలు కూల్చివేశారని సీపీఎం నగర కమిటీ సభ్యుడు తిరుపతి ఆందోళన వ్యక్తం చేశారు. నాలాలు, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టిన బడా నాయకులను వదిలిపెట్టి.. నిరుపేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదని అభిప్రాయపడ్డారు.

కలెక్టర్‌కు డైరీ అందజేత



డైరీ అందిస్తున్న యూనియన్ నాయకులు

హన్మకొండ: హనుమకొండ సుబేదారిలోని కలెక్టరేట్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు కలెక్టర్‌ను సన్మానించి, టీఎన్జీవోస్ యూనియన్ డైరీ అందించారు. అనంతరం అదనపు కలెక్టర్ సంధ్యారాణిని కలిసి డైరీ అందించి సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాల్, కోశాధికారి పనికేల రాజేష్, నాయకులు శ్యామ్ సుందర్, రామునాయక్ పాల్గొన్నారు.

రంజాన్‌కు భారీ ఏర్పాట్లు చేస్తాం

ఖిలా వరంగల్: ఈద్గా మైదానంలో రంజాన్ పండుగ ఈద్ -ఉల్ -ఫితర్ నమాజ్‌కు భారీ ఏర్పాట్లు చేస్తామని ఈద్గా మసీదు కమిటీ ఉపాధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, స్థానిక కార్పొరేటర్ సిద్దం రాజు తెలిపారు. ఈనెల 22న జరగనున్న రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఈద్గా మైదానంలో ప్రారంభమైన ఏర్పాట్లను ముస్లిం మతపెద్దలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈద్గా మైదానంలో బల్దియా ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు జరుగుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో చాంద్‌పాషా, మహమ్మద్ సంజరీ, ముక్కబీర్, చౌకదలి, సాదిక్, హసన్ అలీబేగ్, ఎండి.యాకూబ్, దస్తగిరి, అఫీస్, మాషూక్, వాహేద్, సాబీర్, బల్దియా సూపర్‌వైజర్ సాంబయ్య, రాజు, కనకయ్య పాల్గొన్నారు.

బీఎస్ఎస్ సభ్యులకు పింఛన్ ఇవ్వాలి



కాశిబుగ్గ: ఎమర్జెన్సీ సమయంలో పోరాటం చేసిన భారత సురక్ష సమితి (బీఎస్ఎస్) సభ్యులకు ప్రత్యేక హెల్త్ కార్డులు, పెన్షన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. లేబర్‌కాలనీ వంద ఫీట్ల రోడ్డులో బీఎస్ఎస్ సభ్యులు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి ఎమర్జెన్సీలో సుమారు లక్షా 50వేల మంది జైలుకు వెళ్లగా వారిలో ఇప్పటికి 25వేల మంది జీవించి ఉన్నారని గుర్తుచేశారు. అనంతరం, ఇటీవల మృతి చెందిన బీఎస్ఎస్ ఉద్యమ కారుడు లక్ష్మీనారాయణకు సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు చిట్టిమల్ల శ్యామ్‌కుమార్, మిట్టపల్లి నరసింహరావు, కృష్ణారావు ఉన్నారు.

మార్కెట్‌లో వైద్యశిబిరం

వరంగల్: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో పనిచేసే కార్మికుల ఆరోగ్యం కోసమే వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి తెలిపారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని ప్రాథమిక చికిత్స కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేసే హమాలీ కార్మికులకు బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో చాంబర్ కార్యదర్శి వేదప్రకాష్, చంద్రమౌళి, శ్రీనివాస్, సంపత్, ఎంజీఎం ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి, డాక్టర్లు విజయకుమార్, రోషన్, రుణాల్ కషప్, రాజేష్, నర్సింగ్ స్టాఫ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి, సెలక్షన్ గ్రేడ్ కార్యదర్శి రాహుల్, అడ్డి, కాటన్, కోల్డ్‌స్టోరేజీ సెక్షన్ల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఆయుర్' సదస్సు

హన్మకొండ: హనుమకొండ బాలసముద్రంలోని సామా జగన్‌మోహన్ భవన్‌లో ఈనెల 13న ఉదయం ఆయుర్వేద విద్యార్థులు ఆయుర్ అన్వేషణ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ హనుమకొండ జిల్లా కన్వీనర్ నిఖిల్ తెలిపారు. ఆయుర్వేద వైద్య విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 95504 84609 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

సీపీఎస్ మార్చ్‌ను విజయవంతం చేయాలి

వరంగల్: పాత పింఛన్ సాధనే లక్ష్యంగా ఈనెల 16వ తేదీన వరంగల్, హనుమకొండ సీపీఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ, పాదయాత్రను విజయవంతం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా టీఎస్‌సీపీఎస్ డిపార్టుమెంట్ ఫోరం కన్వీనర్ హరికుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈమేరకు ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ బల్దియా జేఏసీ కార్యవర్గ సభ్యులు, సీపీఎస్ ఉద్యోగులను బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో వరంగల్, హనుమకొండ జిల్లాల బాధ్యులు బుధవారం కలిసి ఓపీఎస్ ప్రాముఖ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీవన్, శ్రీనివాస్, షేక్‌అఫ్జల్, గౌరిశంకర్, ధర్మరాజు, బొట్ల రమేష్, మహానగర సంస్థ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



బల్దియా ఎదుట నాయకులు, ఉద్యోగులు



ఎంజీఎం: సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు

16న మార్చ్

ఎంజీఎం: పాత పెన్షన్ కోసం ఈనెల 16వ తేదీన టీఎస్‌సీపీఎస్ఈయూ చేపట్టిన కాన్సిట్యూషనల్ మార్చ్‌కు ఎంజీఎం ఆస్పత్రి నుంచి వైద్యులు, సిబ్బంది, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు ఎంజీఎంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జీవన్, జ్యోతి, శ్రీనివాస్, రాధ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

శోభారాణి యాది సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యమ మిత్రులు

నయీంనగర్: కేయూ అధ్యాపకురాలు శోభారాణి యాదిసభ పోస్టర్, కరపత్రాన్ని హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేయూ ప్రొఫెసర్ ఈసం నారాయణ మాట్లాడుతూ శోభారాణి చేసిన సాహిత్య, సామాజిక సేవలను యాది చేసుకోవడానికి ఈనెల 15వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న యాది సభకు ఉమ్మడి వరంగల్ నుంచి ఉద్యమ మిత్రులు, అధ్యాపకులు, విద్యార్థులు తరలిరావాలని కోరారు. సమావేశంలో ఎస్.రాంబ్రహ్మం, నల్లెల రాజయ్య, అవినాష్, సాయికిరణ్, లావణ్య, భరత్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగం పార్ట్‌టైం అధ్యాపకురాలు, పీడిత ప్రజల గొంతుక దివంగత డాక్టర్ కందాల శోభారాణి యాదిసభను హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈమేరకు యాదిసభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పలు సంఘాల బాధ్యులు బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ చిర్ర రాజు, ప్రవీణ్, సతీష్, ఠాగూరు, అభిలాష్, అభిరామ్, శ్రీకాంత్, సాయి, బోస్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన డీఈఓ

మడికొండ: మడికొండలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని డీఈఓ అబ్దుల్‌హై బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఒకేషనల్ పరీక్ష తీరును పరిశీలించారు. కాగా, పరీక్షకు 53మంది విద్యార్థులు హాజరయ్యారు.

సీపీపై సంజయ్ వ్యాఖ్యలు సరికాదు



మాట్లాడుతున్న రాజనాల శ్రీహరి

వరంగల్: వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, సంజయ్ రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని బీఆర్ఎస్ నాయకులు రాజనాల శ్రీహరి ఆరోపించారు. వరంగల్‌లోని ప్రైవేట్ హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీహరి మాట్లాడారు. సీపీపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సంజయ్ తక్షణమే ఉపసంహరించుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పెరుమాండ్ల లక్ష్మణ్, నాగవెల్లి ప్రవీణ్, పులిసేరి నరేందర్, పసునూరి విజయ్, బండ్ల సురేందర్, నీలారపు రజ్జీ, హమ్మీద్ మహమ్మద్, అభి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో కవి సమ్మేళనం



మాట్లాడుతున్న బన్న అయిలయ్య

హన్మకొండ చౌరస్తా: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో బుధవారం కవి సమ్మేళనం నిర్వహించారు. నగరానికి చెందిన 28 మంది కవులు వారి కవిత్వంతో అలరించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ బన్న అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీకి అంబేడ్కర్ పేరు పెట్టడం చరిత్రలో గొప్ప పరిణామమని అన్నారు. అంబేడ్కర్ జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో లైబ్రరీ డైరెక్టర్ మధు, సామాజికవేత్త శ్రీనివాస్, కవులు మహేందర్, సిరాజుద్దీన్, మంజుల లైబ్రరీ సిబ్బంది మల్సూర్, పురుషోత్తంరాజు, నిఖిల్, సంతోష్, కుమారస్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం



ఉద్యమనిధిని సేకరిస్తున్న నాయకులు

కేయూ క్యాంపస్: భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని, సామాజిక న్యాయం కోసం పోరాడుదామని సీఐటీయూ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ అన్నారు. సామాజిక న్యాయ వారోత్సవాల్లో భాగంగా కాకతీయ యూనివర్సిటీలో సామాజిక ఉద్యమనిధిని బుధవారం సేకరించారు. ఈనెల 13న సీఐటీయూ చేపడుతున్న సామాజిక న్యాయం, భారత రాజ్యాంగం రక్షణ కోసం 10కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కేయూ టెక్నికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ రవికుమార్, ఆల్ యూనివర్సిటీస్ క్లాస్ ఫోర్త్ ఎంప్లాయీస్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు రవి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కచ్చకాయల చిరంజీవి, కేయూ అధ్యక్షుడు రాంచందర్, ప్రధాన కార్యదర్శి దేశిని రవికుమార్, నాయకులు రాజేందర్, మధు, సందీప్, తోట ప్రభాకర్, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యులు పూర్తి సమాచారం ఇవ్వండి



సమాచార పత్రం ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ సభ్యులకు పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందజేయాలనే సదుద్దేశంతో సభ్యుల పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నట్టు అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. ఈమేరకు సంబంధిత సమాచార పత్రాలను హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరించారు. సమాచార పత్రాలు ప్రెస్‌క్లబ్‌లో అందుబాటులో ఉంటాయని, ఈనెల 20 వరకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సభ్యులు తమ సమాచారాన్ని అందజేయాలని కోరారు. సభ్యుడితోపాటు కుటుంబ సభ్యుల ఫొటోలు, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ప్రెస్‌క్లబ్ ఐడి కార్డ్, సంస్థ గుర్తింపు కార్డు, అక్రిడిటేషన్ కార్డ్ జిరాక్స్‌లను జతచేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి అమర్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

మహిళలు, బాలికలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్సై విద్యాసాగర్

హన్మకొండ: దాడులు, అఘాయిత్యాల పట్ల మహిళలు, బాలికలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని షీటీమ్ ఎస్సై విద్యాసాగర్ సూచించారు. హనుమకొండ కిషన్‌పురలోని సిటీ మహిళా కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం వంటి సోషల్ మీడియాలో అమ్మాయిలు తమ వ్యక్తిగత ఫొటోలు, వివరాలను పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని చెప్పారు. సైబర్ నేరాల బారిన పడినట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎహెచ్‌టీయూ ఎస్సై ఫసియొద్దీన్, కళాశాల సెక్రటరీ శ్రీనివాస్, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజేందర్, ఎస్సై మల్లేశం, షీటీమ్ హెడ్‌కానిస్టేబుల్ బిచ్య నాయక్, కానిస్టేబుల్ వంశీకృష్ణ, భరోసా టీమ్ సభ్యులు రజిత, సాగరిక పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ నిర్మాణానికి కదలిరావాలి



కరీమాబాద్: పత్రికను అందజేస్తున్న కార్పొరేటర్

ఖిలా వరంగల్: బంగారు తెలంగాణ నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా కదలిరావాలని రైల్వేగేట్ ప్రాంత కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, ముస్కమల్ల అరుణ, వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ, పోశాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా వరంగల్ రైల్వేగేట్ ప్రాంతం 33, 34, 37, 38, 41, 42 డివిజన్లలో బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలో ఇంటింటికి బొట్టుపెట్టే కార్యక్రమం బుధవారం జరిగింది. ఈనెల 25న ఆత్మీయ సమ్మేళనం ఉంటుందని చెప్పారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

కాశిబుగ్గ: ఈనెల 26న 35వ డివిజన్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈమేరకు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. భాస్కర్, చిరంజీవి, పన్నీరు ఉమ, శరత్, వినోద్, జన్ను ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

ఆత్మీయ సమావేశానికి హాజరుకావాలి

కరీమాబాద్: వరంగల్ గ్రేటర్ పరిధిలోని 40వ డివిజన్‌లో ఈనెల 23న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆత్మీయ సమావేశానికి స్థానికులు, కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కార్పొరేటర్ మరుపల్ల రవి పిలుపునిచ్చారు. ఈమేరకు డివిజన్‌లో బుధవారం ఇల్లిల్లు తిరుగుతూ ఆహ్వాన పత్రికలను అందజేశారు.

సంక్షిప్తంగా

పీఎన్‌బీ వ్యవస్థాపక దినోత్సవం

ఖిలా వరంగల్: వరంగల్ జేపీఎన్‌రోడ్డులోని ప్రభుత్వరంగ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంకు వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బుధవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా బ్రాంచీ మేనేజర్ అనిల్‌కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కార్తీక్, ఖర్షీద్, షఫీ, రఘు, చందు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓబీసీల సంక్షేమానికి బీజేపీ కృషి



కాశిబుగ్గ: ఓబీసీల సంక్షేమానికి బీజేపీ కృషి చేస్తోందని వరంగల్ జిల్లా కార్యాలయ కార్యదర్శి మంతెన అమరీష్, ఓబీసీ ఉపాధ్యక్షుడు కోట సతీష్ అన్నారు. బీజేపీ జాతీయ ఓబీసీ అధ్యక్షుడు డీఆర్.లక్ష్మణ్ ఆదేశాల మేరకు 19వ డివిజన్‌లో వాడవాడకు ఓబీసీ.. ఇంటింటికి బీజేపీ అనే నినాదంతో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ఓబీసీల ఇల్లిల్లు తిరుగుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో తూర్పు ఓబీసీ కోఆర్డినేటర్ కోమాకుల నాగరాజు, పులిచేరి ఉపేందర్, మెరుగు ప్రకాష్, మామిడాల సతీష్, బైరి మురళీకృష్ణ, రాఘవాచారి, సత్యనారాయణ, సుదర్శన్, రాజు, అజయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా విక్రయానికి పాల్పడితే జైలుకే..

కాజీపేట అర్బన్: గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే జైలుశిక్ష తప్పదని హనుమకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ హెచ్చరించారు. గుండ్లసింగారం తండా గణేష్‌నగర్‌కు చెందిన జెర్పుల ఝాన్సీ గతంలో గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడుతూ పలుమార్లు పట్టుబడింది, ఈమేరకు ఆమెను హనుమకొండ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆమెను నర్సంపేట మహిళా జైలుకు తరలించినట్లు వివరించారు. కార్యక్రమంలో హనుమకొండ ఎక్సైజ్ స్టేషన్ ఎస్సై బాలకృష్ణ, సిబ్బంది విజయ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరాలయంలో చండీహోమం

కాశిబుగ్గ: మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో బుధవారం నవగ్రహ రుద్ర చండీహోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్యా స్వామి, ఓరుగంటి కొమురయ్య, బొమ్మగాని కృష్ణమూర్తి, బండారి భాస్కర్, కుసుమ దయాసాగర్, జంగం రాజు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామికి గోక్షీరాభిషేకం



కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయం ఆవరణలోని హరిహరపుత్రుడు అయ్యప్ప స్వామికి బుధవారం గోక్షీరాభిషేకం నిర్వహించారు. దేవాలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకుడు ఐనవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ఆలయ గురుస్వాములు మహార్చన జరిపించి ప్రత్యేకంగా అలంకరించారు. అయ్యప్పకు గురుస్వామి ఐనవోలు సాయికృష్ణశర్మ ప్రత్యేక అలంకరణ పూజలు చేశారు. సహస్రనామ పారాయణం, గణపతి సహస్రనామ పారాయణం, సుబ్రహ్మణ్య అష్టోత్తరం, హారతి, మంత్రపుష్పం కనుల పండువగా జరిపించారు. పూజా కార్యక్రమాల్లో కార్పొరేటర్ జక్కుల రవిందర్ యాదవ్, అయ్యప్ప గురుస్వాములు కుమారస్వామి, బుంగని రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయం

కాశిబుగ్గ: డివిజన్ అభివృద్ధే తన ధ్యేయమని 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ అన్నారు. పుప్పాలగుట్ట, బ్యాంక్‌కాలనీల్లో రూ.28 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అప్పికట్ల చిరంజీవి, పెద్దగారి శ్రీనివాస్, గుర్ర రామకృష్ణ, ఉమ, బ్రహ్మాచారి, సురేందర్, సతీష్, షారుక్, అనిల్, వినయ్, శరత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కూలర్ బహూకరణ

కాజీపేట: కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురికాలనీలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయానికి రిటైర్డ్ రైల్వే ఉద్యోగి ఎం.ప్రతాప్.. ఎయిర్ కూలర్‌ను బుధవారం బహూకరించారు. ఆయన కుమారుడు మహేంద్రవర్మ జ్ఞాపకార్థం కూలర్‌ను అసోసియేషన్ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి.కృష్ణమూర్తి, గుర్రపు సుధాకర్‌రావు, చంద్ర మోహన్, నగేష్, సత్యనారాయణ, బాబురాజ్, అలీ, మండలోజు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో జరిమానా

కాజీపేట: కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి 9 మందిని కోర్టులో బుధవారం హాజరు పర్చగా ఒకరికి రెండు రోజుల జైలు, 8 మందికి రూ.13,300లు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి విద్యాసాగర్ రావు తీర్పునిచ్చారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ కథనం ప్రకారం మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 9మందిని మంగళవారం రాత్రి పట్టుకున్నట్లు చెప్పారు. సంగీత్‌కు రెండు రోజుల జైలుశిక్ష విధించినట్లు చెప్పారు.

15న నిరుద్యోగ మార్చ్‌కు తరలిరావాలి

ఖిలా వరంగల్: టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీలపై కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు నుంచి హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ఈనెల 15న నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్‌కు నిరుద్యోగులు భారీగా తరలిరావాలని బీజేపీ రాష్ట్ర నేత, వరంగల్ అర్బన్ కోఆరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం ఖిలావరంగల్, శంభునిపేట, రంగశాయిపేటలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందిమల్ల మహేష్, పిట్టల కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ నాయకులు చంద్రమోహన్, నలివెల సతీష్, వంశీ, రంజిత్, రాజ్‌కుమార్, రాజు, కమలాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

హసన్‌పర్తి: ఈనెల 14న హైదరాబాద్‌లో తలపెట్టిన డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కవులు, కళాకారులు, మేధావులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని అంబేడ్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత గాజా గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.

హనుమాన్ భక్తులకు అన్నదానం

హన్మకొండ: హనుమకొండ పద్మాక్షిరోడ్డులోని హనుమద్గిరి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో బుధవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈమేరకు షైన్ విద్యా సంస్థల చైర్మన్ మూగల కుమార్, రమ దంపతులు హనుమాన్ భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, డాక్టర్ చంద్రశేఖర్, ఆర్య దంపతులు, డాక్టర్ సునీత, డాక్టర్ రఘోత్తం రెడ్డి, గందె కృష్ణ, కనుకుంట్ల రవికుమార్, కర్రె దశరథ్, మాదాసు మొగిలయ్య, గండ్రతి సుధాకర్, గంట సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజశౌరి గార్డెన్స్ ప్రారంభం

హన్మకొండ: హనుమకొండ ప్రగతినగర్‌లో నిర్మించిన రాజశౌరి గార్డెన్స్‌ను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గాదె స్వరూప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

కాశిబుగ్గ: వరంగల్ 19వ డివిజన్ వివేకానంద కాలనీకి చెందిన సిరివెల్ల వినోద్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వివేకానంద కాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఎంజీఎంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వినోద్‌ను వారు బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మేరుగు రవిందర్, ఉపాధ్యక్షులు కుమ్మరకుంట్ల రవిందర్, క్యాతం రంజిత్, చిలువేరు పవన్, హరీశ్, శంషొద్దీన్ తదితరులు ఉన్నారు.

మహనీయుల జీవితాలు ఆదర్శం



సభలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ అయిలయ్య

కేయూ క్యాంపస్: మహాత్మా జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ లాంటి మహనీయుల జీవితాలు ఆదర్శమని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బన్న అయిలయ్య అన్నారు. డీఎంఎస్‌ఏ, డీబీఎస్ఏ, టీబీవీఎస్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాలలో బుధవారం నిర్వహించిన జ్యోతిబాపూలే, అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజావేదిక కన్వీనర్ డాక్టర్ తిరుణహరి శేషు, తెలంగాణ బహుజన విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ చిర్ర రాజు, డీబీఎస్ఏ జిల్లా అధ్యక్షుడు సురేందర్, భీమ్ ద్రమ్ రాష్ట్ర నాయకులు రజనీకాంత్, డీఎంఎస్ఏ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడు ఠాగూర్, డీబీఎస్ఏ కళాశాల అధ్యక్షుడు యోగి, ఆయా సంఘాల బాధ్యులు వెంకటేష్, అభినయ్ పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు డాక్టర్ బీఆర్.అంబేడ్కర్



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

హసన్‌పర్తి: యువతకు అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 56వ డివిజన్ గోపాలపురంలో అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రుద్రోజు మణీంధర్‌నాథ్, అటికం రవీందర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు బైరి వెంకట్రాజం, డివిజన్ ప్రధాన కార్యదర్శి లోకిని చందర్, మాజీ ఉపసర్పంచ్ రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మడికొండ: 64వ డివిజన్ టేకులగూడెం గ్రామంలో ఇద్దరు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు, మరో నలుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రమేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నేరుగా అందజేశారు.

దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

హసన్‌పర్తి: 65వ డివిజన్ సుబ్బయ్యపల్లిలో దుర్గమ్మ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే అరూరి రమేష్ బుధవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, విజేందర్, వాసుదేవారెడ్డి, భూపాల్, పుట్ట రవి, భిక్షపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతం కాకుండా కాపాడాలి



ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న సభ్యులు

కాశిబుగ్గ: హనుమకొండ గోపాలపూర్‌లోని వరంగల్ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలకు చెందిన భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సీనియర్ సిటిజన్ వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు లేబర్ కాలనీలోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ గణేశ్వర్‌రెడ్డిని బుధవారం కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలకు ఔషధ మొక్కల పెంపకం కోసం హనుమకొండ గోపాల్‌పూర్ అరకసాయి కుంట శివారులో 19.21 ఎకరాల భూమిని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. కాగా, దాన్ని కొంతమంది ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని తెలిపారు.

ఒలింపియాడ్‌లో రెనాల్డ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఖిలా వరంగల్: ఇటీవల హనుమకొండలో జరిగిన ఇంటర్నేషనల్ టాలెంట్ సర్చ్ ఒలింపియాడ్ పరీక్షలో రంగశాయిపేటలోని రెనాల్డ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఈమేరకు 92మంది విద్యార్థులు హాజరు కాగా, 44 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి గోల్డ్‌మెడల్ సర్టిఫికెట్లను అందుకున్నట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ విద్య, మహేష్, డీన్ వెంకటేష్, కావ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.